# సంగ్రహణాత్మక మదింపు - 2016 - 2017
# ప్రథమ భాష - తెలుగు
# మూల్యంకనా సూత్రాలు

**తరగతి : 6**

---

సాధారణ సూచనలు

1) అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.

2) కరెక్ట్ ఆన్సర్‌ను (3) తోను, కానిచో (7)తోను చూపవలెను.

3) తప్పునకు 1/8 చొ॥న ఒక్కొక్క ఆన్సర్‌కు 1/2 మార్కు కంటే ఎక్కువ తగ్గించరాదు.

4) ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.

5) అసంగతము, అప్రస్తుతము, అధికము **(Extra)** అయిన ఆన్సర్ దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.

6) అధికముగా **(Extra)** వ్రాసిన ఆన్సర్స్‌ను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి “అధికము” **(Extra)** అని వ్రాయవలెను.

7) కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో ‘0’ (సున్న) లేదా **(Zero)** అని వ్రాయవలెను.

8) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.

9) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.

10) పాయింట్స్‌ను బట్టి తగురీతిగా మార్కుల నీయవలెను.

11) పేజీవారీ, ప్రశ్నవారీ మార్కులను ఫస్ట్ పేజీపై వ్రాసి, సమానతను పరిశీలించి, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో **(In words)** వ్రాయవలెను.

---

1) పాదభంగం లేకుండా పూరించుట. భావం రాయుటు 1×8=8 మార్కులు

పరహితము లేని సంపద
ధరనెవ్వడు గూర్చె నేని దక్కక పోవున్
మరి పెంబున జంటీగలు
మరికుడువక గూర్చు తేనె మార్గము సుమతీ.

భావం : సాటి వారికి సహాయపడకుండా డబ్బు ఎంత కూడబెట్టినా దక్కదు. తేనెటీగలు తాము తినకుండా కూడబెట్టుకున్న తేనెను ఇతరులు తీసుకుపోతున్నారు కదా!

(లేదా)

పుష్పమా! నీదు చరితమ్ము పూర్ణమగును
ఒక్క రెణ్ణాళ్ళలో నేమి దక్కె నీకు?

మంచి వాసనల నెడంద నుంచి కొనియు
చిత్రవర్ణాల పోషాకు జేసికొనియు.

భావం : ఓ పుష్పమా! అనేక రకాల అందమైన రంగుల నద్దుకొని మంచి వాసనలను గుండెలో నింపుకున్నావు. నీ జీవితం ధన్యమైంది. కాని ఒకటి రెండు రోజుల నీ జీవిత కాలంలో నీకు మిగులు తున్నదేమిటి?

(సూచన : ప్రశ్నకు కేటాయించిన 8 మార్కులలో పాద భంగం లేకుండా, దోషరహితంగా పద్యం రాసినందుకు 4 మార్కులు; భావం అర్థవంతంగా, దోషరహితంగా సొంతమాటలలో రాసినందుకు 4 మార్కులు ఇవ్వవలెను).

**పరిచిత గద్యం : 4 మార్కులు**

2) దీనులను, దుఃఖితులను తలచుకుంటే హెలెన్ మనసు కరిగిపోయేది.

3) హెలెన్ తన జీవితాన్ని తనలాంటి వాళ్ళ జీవితాల్లో వెలుగులు నింపేందుకు అంకితం చేసింది.

4) మామూలు మనుషులకు కళ్ళు రెండేగాని, ఆమకు శరీరమంతటా స్పర్శరూపనేత్రాలున్నాయి.

5) సూచన : ఆమెను ఏది పరవశింపజేసేది? వంటి అర్థవంతమైన ప్రశ్న రాసినందుకు మార్కు ఇవ్వవచ్చును.

**అపరచిత గద్యం**

6) తనతోటి వారు చదువును నిర్లక్ష్యం చేయడం చూసి ముస్కాన్ తట్టుకోలేకపోయేది.

7) ముస్కాన్ తన ఇంటి ముందు పుస్తకాలు పేర్చడం వలన ఆ మురికివాడలోని పిల్లలు వచ్చి వాటిని తిరగేయడం మొదలుపెట్టారు.

8) ముస్కాన్ కృషిని గుర్తించి ప్రభుత్వం "థాట్‌లీడర్" పురస్కారానికి ఎంపిక చేసింది.

9) సూచన : ముస్కాన్‌కు రాజ్యశిక్షణ కేంద్రం ఏం బహుమతి నిచ్చింది? ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాసినందుకు మార్కు ఇవ్వవచ్చును)

**పరిచిత పద్యం**

10) కిందపడిన అవ్వను బాలలు పైకెత్తినారు.

11) అవ్వ కాయమునకు ధూళి దులిపి, గాయమునకు కట్టుకట్టి మాట రాని ముసలి అవ్వ నోట నీరు పోసినారు.

12) అరటిపండ్లు తొక్కతీసి ఒక్కొటొక్కటి చక్కగా అవ్వకు తినిపించారు.

13) (సూచన : బాలలు అరటిపండ్లు ఎందుకు తెచ్చారు? ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాసినందుకు మార్కు ఇవ్వవచ్చును).

**అపరిచిత గద్యం**

14) కవి భగవంతుడిని ప్రార్థిస్తున్నాడు.

15) తనలోని లోభిత్వాన్ని, సంకుచిత పరమైన గుణాలను నాశనం చేయమని కవి ప్రార్థిస్తున్నాడు.

16) సుఖ దుఃఖాలను తేలికగా భరించే శక్తి తనకు కావాలని కవి కోరుకుంటున్నాడు.

17) (సూచన : కవి దేనిని అనుగ్రహించమని భగవంతుని కోరుతున్నాడు? ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాసినందుకు మార్కు ఇవ్వవచ్చును).

**వ్యక్తీకరణ సృజనాత్మకత**

**లఘు ప్రశ్నలు**

18) కవిపేరు : జంధ్యాల పాపయ్యశాస్త్రి : కలం పేరు : కరుణశ్రీ

రచనలు : ఉదయశ్రీ, విజయశ్రీ, కరుణశ్రీ, కాలం : 1912-1992

19) సమాజసేవ చేయడానికి మార్గాలు : బడిబయట తిరిగే పిల్లలను పాఠశాలలో చేర్పించడం. చెట్లు ఎవరైనా ఇష్టం వచ్చినట్లు నరికివేస్తే అధికారులకు ఫిర్యాదు చేయడం, పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య సిబ్బందికి సహకరించడం, ప్లాస్టిక్ వలన అనర్థాలను తోటివారికి తెలియజేయడం, నిరక్షరాస్యులకు సాయంత్రం పూట విద్య నేర్పడం, మొక్కల్ని పెంచడం.

(సూచన : పై వాటిలో ఏ నాలుగు రాసినా రెండు మార్కులు ఇవ్వవచ్చును).

**వ్యాసరూప ప్రశ్నలు**

20) మధువనంలోకి కోతుల చేష్టలు :

ఆకలిగా ఉన్న ఒక కోతి కొమ్మను ఊపుతుంటే మరకొకోతి చేతితో పట్టుకొని ఉంటున్నది.

ఒకకోతి తేనె పట్టును రేపుతుండగా మరొకకోతి ఆలస్యం చేయకుండా తేనెలను తాగుచున్నది.

ఒకకోతి కాయలను కోస్తుంటే మరొక కోతి హడావుడిగా మింగుతున్నది.

ఒకకోతి గోళ్ళతో చివుళ్ళను చీల్చుతుంటే ఇంకొక కోతి బుగ్గలు నిండేలా బొక్కుతున్నది.

ఒకకోతి పండ్లకోసం ఎటువంటి చెట్టునైనా పాకుతున్నది.

ఒకకోతి చాలా దూరం నుంచి కుప్పించి దూకుతున్నది.

వానరములు కాయకలతో దెబ్బలాడుతున్నది. గంతులు వేస్తున్నది. పూలతీగలతో ఊయలలూగుతున్నవి. చెట్లను ఊపుతున్నవి. పండ్లను పొట్టనిండా తింటున్నవి. మూతి తిప్పుతూ వెక్కిరిస్తున్నది. ఊరకనే అటు, ఇటు దాటుతూ తోకలు ఎత్తుకుంటున్నవి. కేకలు వేస్తున్నది. నేలపైకి దూకుతున్నవి. మధువనాన్ని పాడు చేశాయి.

(సూచన : పై విధంగా ఏవేని ఎనిమిది వాక్యాలు రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును).

(లేదా)

కవి మనదేశ జెండాను విను వీధులంట ఎగురెయ్యాలని కోరుకున్నాడు? బాగా డబ్బు ఉండి కళ్ళు మూసుకుపోయినవాళ్ళు, పొగరెక్కినవాళ్ళు తెలివిలేనివాళ్ళు అధికారం పొందకూడదు. బీదవాళ్ళు దురదృష్టవంతులు, నియంతలు లేని కొత్త ప్రపంచం, కొత్త కాలం రావాలి అని కోరుకున్నాడు.

కులమతాల అడ్డుగోడలు లేని; పేద ధనిక భేదాలు కనిపించని, శాంతిని, సంపదను సమానంగా పంచే దేశం కావాలి. భోగభాగ్యాలతో సర్వసమానత్వం ఏర్పడే, సమాన సంస్కృతి శోభిల్లే నవీనకాంతి భారతదేశం నిండా ప్రసరించాలని కవి కోరుకున్నాడు.

21) మాతృభాష మనలోని భావాలను ఇతరులకు తెలిపే అద్భుత సాధనం. భాష వలన మనకు ఆనందం కలుగుతుంది. అంతేకాదు మన పూర్వీకుల కథలు, గాథలు, సంస్కృతి సంప్రదాయాలు, చరిత్ర వంటివి తెలుస్తాయి. ఆటలు, నాటికలు వంటి వ్యవహార రూపాలు మాతృభాషలో నేర్చుకోవడం, ప్రదర్శించడం, చూసి ఆనందించడం తేలికగా ఉంటుంది. మాతృభాష వలన కుటుంబం, పరిసరాలు, సంఘంతో దగ్గర సంబంధాలు ఏర్పడుతాయి.

(సూచన : మాతృభాష ప్రయోజనాల గురించి విద్యార్థి సొంతంగా ఇటువంటి ఎనిమిది వాక్యాలు రాసినట్లయితే పూర్తి మార్కులు ఇవ్వవచ్చును).

(లేదా)

మీరు తల్లిదండ్రులకు చేయదలచిన సేవ.

నేను పెద్దయ్యాక నా తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకుంటాను. వారిద్దరికీ అనారోగ్యం కలగకుండా, ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయిస్తాను. వృద్ధాశ్రమాలలో వారిని చేర్పించను.

(సూచన : పై ప్రశ్నకు తగినవిధంగా 8 వాక్యాలలో సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చును).

22) ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గొప్పతనం.

రాయలసీమరత్నం, తెలుగుజాతి గర్వించదగిన ఆణిముత్యం. తెల్లదొరల పాలన నుంచి మనదేశాన్ని విముక్తం చేసి, స్వాతంత్ర్యం సాధించాలన్నా గొప్ప తలంపుతో ప్రాణాలర్పించిన మహనీయుడు. కుందేరు నదిఒడ్డున 'రూపనగుడి'లో జన్మించిన నరసింహారెడ్డి యవ్వనదశకు వచ్చేటప్పటికి రాచరిక విద్యలన్నీ నేర్చుకున్నాడు.

మనదేశ ప్రజల మీద పెత్తనం చేస్తున్న తెల్లదొరల అధికారాన్ని అణచాలనే ఉద్దేశ్యంతో కోయిలకుంట్ల తహసిల్దారును, ధనాగారానికి అధిపతిని చంపాడు. తెల్లదొరైన కాకరేన్‌ను ఓడించాడు. తన రాజ్యంచుట్టు ప్రక్కల నున్న ముకముళ్ళ, ముంగోడు, కానాల, సంజాల గ్రామస్తులను తనతో చేర్చుకొన్నాడు.

నరసింహారెడ్డిని చంపడానికి కెప్టెన్ నార్టన్ అనే సేనానిని సైన్యంతో సహా ఆంగ్లేయులు పంపారు. వారిని నరసింహారెడ్డి ఓడించి పంపించాడు. ఓటమి పాలైన ఆంగ్ల సేనానిని నార్టన్ మళ్ళీ సైన్యాలతో దండెత్తి వచ్చి దాడి చేసి నరసింహారెడ్డిని ఏకానికి చేశారు. ఆయన నల్లమల్ల అడవిలో ఉండగా ఆంగ్లేయులు చుట్టుముట్టి సైనిక బందోబస్తుతో ఆయనని జుర్రేటి దగ్గర ఉరితీశారు. స్వాతంత్ర్యకాంక్షతో ఆంగ్లేయులతో వీరోచితంగా పోరాడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వీరమరణం పొందాడు.

(లేదా)

మనం ప్రకృతి ఆరాధకులం. ప్రకృతిని సంరక్షించడానికి అనేక పండుగలను జరుపుకుంటాం. వసంత ఋతువు రాగానే వచ్చే పండుగ ఉగాది. ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం. ఆరోగ్యదాయిని.

ఆషాఢ మాసంలో జరుపుకొనే పండుగ ఆషాఢ పూర్ణిమ. ఇది రైతులకు ముఖ్య పండుగ. రైతులు ఏరువాకతో వ్యవసాయ పనులు మొదలు పెట్టే పండుగ.

(సూచన : పైన ఇచ్చిన రెండు పండుగలే కాకుండా సంక్రాంతి, రథసప్తమి వంటి ఏవైనా రెండు పండుగల గుర్తించి రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును).

23) కూనలమ్మ పదాలు ఆధారంగా మంచివాక్యాలు.

1) మూర్ఖుడు మంచి మాటలు వినడు.

2) అప్పు మెడలో రాయి వంటిది.

3) మనసు తెలుపని భాష సముద్రపు ఘోష వంటిది.

4) ఇతరులను తిట్టడం వలన మనకు కీర్తిరాదు.

(సూచన : ఇటువంటి మంచివాక్యాలు నాలుగు రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును).

(లేదా)

హిరణ్యకం : ఏం మునిగిపోయిందని వచ్చావు నువ్వు?
మేం వస్తున్నాం కదా!

లఘు పతనకం : సరే! ఒక ఆపద వచ్చింది. వేటగాడు ఇటే వస్తున్నాడు.

మంధరకం : అయ్యో ఇప్పుడెలాగా?

లఘు పతనం : అందుకే మిత్రమా! నిన్ను రావద్దంది.

హిరణ్యకం : మనం ఇప్పుడు ఉపాయాన్ని ఆలోచించింది ఈ అపాయం నుంచి తప్పించుకోవాలి.

చిత్రాంగుడు : ఎలాగో నువ్వే చెప్పు మిత్రమా!

హిరణ్యకం : చిత్రంగా! వేటగాడు మంధరకాన్ని బంధించినట్లు కనిపించగానే, నువ్వు చచ్చినట్లు

పడిఉండదు. వాడు నిన్ను చూసి ఆనందంతో మంధరకాన్ని వదిలిపెడతాడు. మనం సంతోషంగా ఉండొచ్చు. (అవి అలాగే చేసి అపాయాన్ని తప్పించుకున్నాయి).

సూచన : (ఈ విధంగా జంతువుల పేర్లు లేకుండా కాకి, ఎలుక, జింక్, తాబేలు అని రాసినా; సంభాషణ అర్థవంతంగా రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును).

## పార్టు-బి

24) బి

25) బి

26) ఎ

27) డి

28) డి

29) డి

30) ఎ

31) సి

32) బి

33) సి

34) సి

35) డి

36) ఎ

37) బి

38) ఎ

39) సి

40) ఎ

41) డి

42) అర్థవంతమైన వాక్యప్రయోగం చేస్తే మార్కు ఇవ్వవచ్చును.

43) అర్థవంతమైన వాక్యప్రయోగం చేస్తే మార్కు ఇవ్వవచ్చును.